1993
నుండి
నిరంతర
ప్రచురణ
శ్రీఖర :ఆశ్వయుజము
అక్టోబరు 2011

తెలుగుజాతి పత్రిక

# నడుస్తున్న చరిత్ర

వెల : రూ.10/-





తెలంగాణ
తొలితరం
కథకుడు
కీ.శే.గూడూరి
సీతారాం

ఆధునిక భాషగా తెలుగుకు
ప్రపంచ స్థాయిలో గుర్తింపుకై కృషి మొదలైంది.
ఇంటర్నెట్‌లో తెలుగు ఉన్నతికోసం యూనికోడ్‌తో సహా
అన్ని సాంకేతిక ఉపకరణాలకై ఉద్యమస్థాయి కృషికి
'అంతర్జాతీయ తెలుగు అంతర్జాల సదస్సు' నాంది పలికింది.



తెలుగు భాషోద్యమ గీతాలను
నాట్యరూపాలుగా తీర్చిదిద్ది
ఆట-పాట-మాట
కార్యక్రమంలో
తెలుగు భాషోద్యమ సమాఖ్య
కావలిశాఖ ప్రదర్శించింది.

ఒక తరం నిశ్శబ్దం కారాదు

# తొలి అంతర్జాతీయ తెలుగు అంతర్జాల సదస్సు విజయవంతం






లిసామూర్

ఏప్రిల్ 16న మన రాష్ట్రరాజధానిలో డా॥ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల సంస్థలో అంతర్జాలంలో తెలుగు బాగోగుల గురించి సిలికానాంధ్ర, రాష్ట్ర ప్రభుత్వ సమాచార సాంకేతికశాఖ(ఐటి) కలిసి నిర్వహించిన 'తెలుగు అంతర్జాల సదస్సు' నిర్ణయం మేరకు అమెరికాలో – కాలిఫోర్నియా రాష్ట్రంలోని మిన్‌పిటాస్‌లో సెప్టెంబరు 28,29,30లలో 'అంతర్జాతీయ తెలుగు అంతర్జాల సదస్సు' జరిగింది. ఈ లోపు 4 నెలల వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం చురుగ్గా తీసుకున్న చర్యలవల్ల – అంతర్జాతీయ సదస్సు విజయవంతం కావడానికి అన్నివిధాలా ప్రాతిపదిక ఏర్పడింది.

ఏక సంకేతలిపి(యూనికోడ్)లో తెలుగుభాషకు సభ్యత్వం తీసుకోవడంతోపాటు 6 ఇంటర్నెట్ అక్షరలిపుల్ని తయారుచేయడానికీ, యూనికోడ్‌లో శాశ్వత సభ్యత్వానికీ రాష్ట్ర ప్రభుత్వం 61 లక్షలు ఖర్చు పెట్టింది. సదస్సు నిర్వహణకు పెద్దఎత్తున ఆర్థిక సహాయంతోపాటు ఈ విషయంలో ముందుకు సాగడానికి అన్ని ఖర్చుల్నీ భరించడానికి ముందుకువచ్చింది. ఈశాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారికీ వారి అధికారబృందానికీ ఈ ఘనత దక్కుతుంది. తెలుగంటేనే పట్టించుకోని మన ప్రభుత్వ వైఖరిలో ఇంత పెద్దమార్పుకూ 'సిలికానాంధ్ర' కూచిపూడి వెంకట్ వంటి కార్యశీలుని తోడ్పాటుతో శ్రీ మండలి బుద్ధప్రసాద్ చేసిన కీలకమైన కృషి కారణం. ఆయనే తన అధ్యక్షోపన్యాసంలో అన్నట్లు, పదేళ్ల అలసత్వం మూడునాలుగు నెలల చైతన్యంతో కొట్టుకుపోయింది. వీరితోపాటు ఈ విజయం దిశగా నిరంతరం కృషిచేసిన శ్రీయుతులు గారపాటి ఉమామహేశ్వరరావు, పేరి భాస్కరరావు, వీవెన్ వంటి కంప్యూటర్ రంగ నిపుణులందరూ అభినందనీయులు. భారతదేశం నుంచి యూనికోడ్ కన్సార్టియంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆ సంస్థ ఉపాధ్యక్షురాలు లిసామూర్ సదస్సులో ప్రకటించారు. మంత్రి శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారయితే హైదరాబాదులో జరిగిన సదస్సులో, అమెరికాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులోనూ ముఖ్య అతిథిగా పూర్తి సమయం ఇచ్చి పాల్గొనడం, తాను స్వయంగా ఒక ఫాంట్ కోసం 6 లక్షల రూపాయలు విరాళం ప్రకటించడం విశేషం.

ఈ అంతర్జాతీయ సదస్సులో 22 దేశాల నుంచి 70 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. సదస్సు చివరి రోజైన శుక్రవారం నాడు తెలుగు భాషావేత్తలు, కంప్యూటర్ రంగ నిపుణులు కలసి పలుతీర్మానాలను ఆమోదించారు. ఆంధ్రప్రదేశ్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అధ్యక్షతన భవిష్య కార్యాచరణకు రూపకల్పన జరిగింది.

అంతర్జాలంలో తెలుగు భాషాభివృద్ధి దిశగా సాంకేతిక ఉపకరణాల్ని ఎప్పటికప్పుడు సిద్ధంచేసుకోవడం, ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రామాణిక ఉపకరణాలను మన స్థానిక భాషకు అనువుగా మలచుకోవడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి అవసరమైన బోధన, శిక్షణ కార్యక్రమాలను చేపట్టడం, ఈ క్రమంలో తెలుగు కోసం పలు ఆవర్తనాల రూపకల్పన జరగాలని సదస్సులో తీర్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నాల ప్రసంగిస్తూ ఈ తీర్మానాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూతనిచ్చి ముందు నిలుస్తుందన్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్లు, రికార్డులను యూనికోడ్‌కు అనుసంధానిస్తూ తెలుగు భాషలోకి మార్చుతామని, ఈ మేరకు రెండు వారాల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని సభాముఖంగా స్పష్టం చేశారు.

రెండవ అంతర్జాతీయ సదస్సు వచ్చే ఏడాది విశాఖపట్టణంలో సెప్టెంబరు 21, 22, 23 తేదీలలో జరగగలదని, ఆనాటికి మనం గణనీయంగా ఈ రంగాన్ని అభివృద్ధి చెయ్యాలని ఈ సదస్సు నిర్ణయించడం విశేషం.

(చూడండి : శ్రీ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షోపన్యాసం : పుటలు 26,27, బువ్వపెట్టే బాషగా తెలుగు : పుట 13)

## వినమ్ర నివేదన ...



**ఎస్.పి.వై.రెడ్డి, బి.ఇ.,**
**భారత పార్లమెంటు సభ్యులు**
**నంది సంస్థల అధినేత, నంద్యాల.**
**నడుస్తున్న చరిత్ర పోషకులు**

ఎడతెగని ఆందోళన మనిషి ఆరోగ్యాన్ని ఎట్లా దెబ్బతీస్తుందో, అంతులేని రాజకీయ ఆందోళనలు రాష్ట్ర ఆరోగ్యాన్నీ, ప్రగతినీ అడ్డుకొంటాయి. మన రాష్ట్రంలో ఏళ్లతరబడీ ప్రత్యేక తెలంగాణ కోసం సాగుతున్న అలజడి ఇప్పుడు సకలజనుల సమ్మెతో పరాకాష్టకు చేరుకొంది. అన్ని రంగాల్లో అభివృద్ధిని నిలిపివేయడం కొన్ని సందర్భాల్లో మున్ముందు కోలుకోలేని పతనాన్ని కూడా తెచ్చిపెడుతుంది. ఇంతకాలంగా ఈ సమస్య సరియైన రాజకీయ పరిష్కారానికి నోచుకోక పోవడంతో ప్రజలకు అత్యవసరమైన రంగాల్లో సేవలు నిలిచిపోయే స్థితి దాపురించింది. విద్యుత్ ఉత్పత్తి అడుగంటి, పంటలు, పరిశ్రమలు నాశనమయ్యే పరిస్థితి దాపురించింది. ఇప్పటికైనా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే పట్టుదలతో బాధ్యులందరూ కదలాలి. నాయకులమధ్య, పార్టీలమధ్య వైరుధ్యాలు, స్వార్థాలు ప్రాంతాల ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు అనుమతించ కూడదు. ఈ సమయంలోనైనా మనం విజ్ఞతతో నడుచుకోకపోతే భావితరాల వారు మనలను క్షమించరు.

తెలుగు ప్రజల మధ్య స్నేహసంబంధాలు శాశ్వతంగా కొనసాగేవిధంగా 'సమస్య' తీరిపోవాలని, శాంతియుతంగా మన తెలుగు పురోగమించాలని కోరుకొందాం.

**ఈ పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.**

ఈ సాంకేతిక యుగంలో ఒక సమున్నత భాషగా తెలుగు ప్రపంచ స్థాయిలో విలసిల్లడానికి ఇంటర్నెట్‌లో తెలుగు విజృంభించాలి. ఇందుకు ఇప్పుడు కావలసిన మౌలిక వసతులన్నీ ఏర్పడుతున్నాయి. కాలిఫోర్నియాలో జరిగిన తొలి అంతర్జాతీయ తెలుగు అంతర్జాల సదస్సు విజయవంతం అయింది.

26,27, బువ్వనిచ్చే భాషగా...13




## లోపలి పుటలలో....


| | | |
|---|---|---|
| **సంపాదక హృదయం** : అందరి తెలుగునాడు కావాలి | | 5 |
| **చూపు** : ఒకతరం నిశ్శబ్దం కారాదు | **జయధీర్ తిరుమలరావు** | 7 |
| తెలుగుసిరి : అమెరికాలో తెలుగు | **ఆర్వీయస్ సుందరం** | 9 |
| ప్రత్యేక వ్యాసం : తెలంగాణ భాషాసాహిత్యాల... | **చుక్కా రామయ్య** | 11 |
| **బువ్వనిచ్చే భాషగా తెలుగు తొలి ముందడుగు** | **జి.వి. పూర్ణచందు** | 13 |
| **వ్యాఖ్యానం** : రాజకీయ అవకాశవాదుల మధ్య.... | **చలసాని నరేంద్ర** | 16 |
| **అన్వేషణ** : నిజాం వజ్రం అనబడే బాలకోహినూర్ | **బి. రామచంద్రారెడ్డి**<br>**డి. సూర్యకుమార్** | 17 |
| నివాళి : కథల తెలంగాణ - గూడూరి సీతన్న | **నిజాం వెంకటేశం** | 19 |
| **నల్లమలలో చెంచు ప్రపంచం బతుకు కతలు... 8** | **తోకల గురవయ్య** | 21 |
| **స్పందన** : తెలుగు లిపిలోని అక్షరమాలను..... | **మండల మల్లారెడ్డి** | 24 |
| మార్గ 'సిరా' : మీరు వాళ్లకు ఓ'గన్' కొనిస్తారా | **జాన్సన్ చోరగుడి** | 28 |
| **వేలూరు మాండలిక కథ** : కలసిరాని కాలం | **ఓట్రం పురుసోత్తం** | 29 |
| **'గోసంగి' వారి చరిత్ర - ఒక పరిశీలన** | గంధం విజయలక్ష్మి | 31 |
| **స్పందన** :అల్లూరి వేంకటాద్రి స్వామి జీవిత విశేషాలు | **జి.వి. పూర్ణచందు** | 34 |
| **పరిశోధన** : వల్లభాభ్యుదయం - చరిత్రాంశాలు | **కీ.శే. కొర్లపాటి శ్రీరామమూర్తి** | 35 |
| **మహిళలకోసం** : మహాత్ముడు - మహిళ | **విజయ బక్ష్** | 38 |
| **బంగారయ్య నుడి - నానుడి పై చర్చ** | **స.వెం. రమేశ్** | 39 |
| తెలుగు నుడి : తెనుఁగు - తోఁబుట్టువులు - 4 | **మారేపల్లి రామచంద్రశాస్త్రి** | 41 |
| **పుస్తక సమీక్ష** | | 44 |
| **గ్రంథాలయం** | | 48 |
| **తెలుగు భాషోద్యమ సమాఖ్య విస్తృత కార్యక్రమాలు, కావలి** | | 49 |
| **సాహితీరంగ వార్తలు** | | 50 |


కవితలు : కత్తి పద్మారావు, పూదోట శౌరి, పి. వెంకటరెడ్డి, ఈదూరు సుధాకర్, పి.ఎస్. నాగరాజు

కార్టూన్లు : సరసి, ఎ.వి.యం.

ఫొటోలు :**తమ్మా శ్రీనివాసరెడ్డి**   కంప్యూటీకరణ : **లావేటి త్రివేణి, షాకీరా**

సంపాదకుడు : **డా॥ సామల రమేష్‌బాబు**


**నడుస్తున్న చరిత్ర**, జి-2, శ్రీవాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం, విజయవాడ-520004. *e-mails:* ncharithra@rediffmail.com; ncharithra@gmail.com
దూరవాణి: (కార్యాలయం) 0866 – 2439466   సంపాదకుడు : 98480 16136


రచయితలకు విజ్ఞప్తి : మీ రచనలతోపాటు, హామీ పత్రాన్ని తప్పక జతపరచాలి. ఆ రచన ఏ ఇతర పత్రిక పరిశీలనలో లేదనీ కేవలం నడుస్తున్నచరిత్రలో ప్రచురణకు మాత్రమే పంపుతున్నామని హామీ పత్రంలో వ్రాయాలి. మీ పేరు, పూర్తి చిరునామా, ఫోను నెంబరు తెలియపరచాలి.

## తెలుగుజాతి పత్రిక
# నడుస్తున్నచరిత్ర
మాసపత్రిక

 స్వభాష  స్వదేశీ  స్వాభిమానం

భాషాసంస్కృతులనూ అనంత విజ్ఞానాన్నీ పెంపొందించుకొంటూ సమసమాజ నిర్మాణదిశగా ఉద్యమ చైతన్యంతో ముందుకుసాగే తెలుగుజాతి వేదిక.

సంపాదకుడు **డా॥ సామల రమేష్‌బాబు**

### చందా వివరాలు

| | వ్యక్తులకు | సంస్థలకు |
|---|---|---|
| శాశ్వత చందా(ఒకేసారిగా) : | రూ.1000 | రూ.2000 |
| 3 సం॥ (36 సంచికలు) : | రూ.300 | రూ.500 |
| 1 సం॥ (12 సంచికలు) : | రూ.120 | రూ.200 |

ఎం.ఓ. లేదా విజయవాడలో చెల్లునట్లు బ్యాంకు డి.డి.గా 'నడుస్తున్న చరిత్ర' పేర పంపాలి. చెక్కు పంపేట్లయితే అదనంగా రు.30 లు చేర్చి పంపండి.
ఆంధ్రా బ్యాంక్, మాచవరం, విజయవాడ ఆన్‌లైన్ అకౌంట్
**037111100000131**

### చందాదారులకు సూచనలు

 మీ చందా కాలం ముగింపు తేదీ - పత్రిక కవరుమీద మీ చిరునామా పై భాగంలోనే ఉంటుంది. గమనించండి.
 మీ చందా పూర్తయితే దయచేసి వెంటనే చందా పంపించండి. ఎం.ఒ.గాని డ్రాఫ్టుగాని పంపండి.

### చందాలు, రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా

**నడుస్తున్న చరిత్ర**

జి-2, శ్రీవాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి,
మాచవరం, విజయవాడ-520 004
దూరవాణి: 0866-2439466 సంపాదకుడు: 9848016136

**చందాదారులుగా చేరండి. ప్రతినెలా పత్రికను పోస్టులో పొందండి**

**Subscription Rates for foreign countries :**
Per annum : U.S. $ 20 For 5 years : U.S. $ 100
Payable to *Nadustunna charithra* at vijayawada

Address for correspondence :
Nadustunna Charithra, G.2, Sri Vayuputra Residency,
Hindi College Street, Machavaram, Vijayawada - 520004.
Phone : 0866-2439466(Office) 9848016136(Editor)
e-mails: ncharithra@rediffmail.com
ncharithra@gmail.com

 www.kinige.com

**ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిపోయే తమిళనాడు ఆర్టీసీ బస్సులపై**
## ఇక తెలుగులో ఊర్లపేర్లు
### తెలుగు భాషోద్యమకారుల కృషి ఫలితం

ఆంధ్రరాష్ట్రానికి వస్తున్న తమిళనాడు ఆర్టీసీ బస్సులపై తెలుగు పేర్లు రాయించేందుకు తమిళనాడు రవాణాశాఖ అంగీకరించింది. తెలుగుభాషోద్యమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సాకం నాగరాజుకు గురువారం తమిళనాడు రవాణాశాఖనుంచి ఈమేరకు అంగీకారపత్రం అందింది తిరుపతిలోని తెలుగు భాషోద్యమకారులు ఈ విషయమై కొన్ని నెలలుగా జరిపిన ఆందోళనల ఫలితంగా తమిళనాడు ప్రభుత్వం అధికారికంగా ప్రకటన విడుదలచేయడంపై సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది. 'తమిళనాడు బస్సులపై తెలుగు భాషలో పేర్లేవి' అంటూ ఈ ఏడాది ఏప్రిల్ 27వ తేదీ ఆంధ్రజ్యోతిలో ప్రత్యేక కథనం ప్రచురించడంతో తెలుగు భాషోద్యమకారులు కార్యాచరణకు దిగారు. తిరుపతిలోవున్న తమిళనాడు, కన్నడ ప్రాంతాల రవాణాశాఖ అధికారులకు బస్సులపై ఊర్లపేర్లు తెలుగులో రాయించాలని వినతిపత్రాలను సమర్పించారు. తమిళభాషలో వూర్లపేర్లు వుండడంతో యాత్రికులు పడుతున్న ఇబ్బందులను తమిళనాడు ముఖ్యమంత్రికి, హోసూరు శాసనసభ్యుడు గోపీనాథ్‌కు వివరిస్తూ లేఖలు రాశారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జయలలిత ఆంధ్రాప్రాంతాలకు వెళ్లే తమిళ బస్సులపై వూర్లపేర్లను తెలుగులో రాయించాలంటూ రవాణాశాఖ అధికారులకు ఉత్తర్వులను పంపించారు. దీని నకలు గురువారం తిరుపతిలోని ఉద్యమకారులకు చేరడంతో వారంతా ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు భాషాభిమానులకు, ఉద్యమకారులకు ఇది తొలివిజయమని తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, పేరూరు బాలసుబ్రహ్మణ్యం, బి.దామోదర రెడ్డి, జల్లె తులసీ యాదవ్ తదితరులు వ్యాఖ్యానించారు. తెలుగు భాషోద్యమకారులు బీవీఆర్ నాయుడు మాట్లాడుతూ తమిళనాట తెలుగువారు నివసించే ప్రాంతాలలో తెలుగుభాష అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పొరుగు భాషలను గౌరవిస్తూ తమిళనాట సరిహద్దు ప్రాంతాలలో తమిళ మాధ్యమాలను తెలుగు ప్రాంతాలలో అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ విషయాన్ని స్ఫూర్తిగా తీసుకుని తిరుపతి వ్యాపార వర్గాలు తమ షాపులపై పేర్లను తెలుగులో రాయించాలని జిల్లా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు కోట పురుషోత్తం కోరారు. టీటీడీలోని వివిధ విభాగాల్లో తెలుగు భాష అమలును వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సంపాదకీయం

# అందరి తెలుగునాడు కావాలి

ఇప్పుడున్న ఆంధ్రప్రదేశ్‌లోంచి తెలంగాణ వేరుపడాలని జరుగుతున్న ఉద్యమం తుది దశకు చేరుకున్నదని, ఇప్పుడు తెలంగాణను తెచ్చుకోకపోతే మరెన్నటికీ తెచ్చుకోలేమని, సకలజనుల సమ్మెతోనే ఇది నెరవేరాలని ఉద్యమనేతలు ప్రకటిస్తున్నారు. ఏదో ఒక సాకుతో సమస్యను వాయిదా వేయడమే పనిగా పెట్టుకొన్న కేంద్ర పాలకవర్గం ఇప్పుడు ఇరుకునపడింది. తమ వైపునుంచి స్పష్టమైన నిర్ణయం తీసుకోకతప్పని పరిస్థితిని తెచ్చుకొంది– అధికార కాంగ్రెసుపార్టీ. తమ నిర్ణయం తేల్చకుండా ఇతర పార్టీలను అడగలేని ఆత్మరక్షణలో పడింది. తాను నిర్ణయించుకొని, తన సంకీర్ణ ప్రభుత్వ భాగస్వాములను కూడా ఒక ఒప్పుదలకు తెస్తేనే తప్ప, పార్లమెంటులో తీర్మానాన్ని పెట్టలేని దుస్థితిలో పడింది. ఇంకా చెప్పాలంటే వాస్తవాలను చూడకుండా ఇక ఏమాత్రం తప్పించుకోలేని స్థితి ఏర్పడింది. కేంద్ర పాలకవర్గ నిర్ణయం స్పష్టంగా తేలితే – తెలుగుదేశంగానీ, మరొక పార్టీగాని ముగ్గులోకి రాక తప్పదు.

ఇప్పుడీ ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే మూడువారాలు దాటిన సకలజనుల సమ్మెతో రాష్ట్రంలో పరిపాలన, జనజీవనం అస్తవ్యస్తం అయింది. ఉద్యమవేడిలో నేతల మాటలు హద్దులు మీరడం, వాటి ప్రభావం సామాన్య జనులపై పడుతూండడంతో వివిధ ప్రాంతాల ప్రజల మధ్య ద్వేషం గూడుకట్టుకొంటోంది. తాత్కాలికంగా ఏదో మాయమాటలు పలికి సమ్మెను విరమింపజేద్దామనుకొనే దశ దాటిపోయింది. బలప్రయోగంతో ఉద్యమాన్ని అణచివేయాలంటే అది అనుకోని దారుణాలకు, మరింత కల్లోలానికే దారితీస్తుంది.

జరగవలసిందొక్కటే. విభజనకు సూత్రప్రాయంగా అంగీకరిస్తూ అన్ని పక్షాలబాధ్యులు, ప్రభుత్వనేతలు ఒక స్పష్టమైన ప్రకటన చేసి, సమ్మె విరమణ చేయించాలి. వెంటనే విభజన ప్రక్రియను రూపొందించడానికి అన్నిపక్షాల ప్రతినిధులతోపాటు, రాజకీయేతర సాంస్కృతిక సంఘాల, సామాజిక ఉద్యమకారుల ప్రతినిధులను కూడా చేర్చిన ఒక విస్తృత సంఘం ముందుకు సమస్యను పెట్టాలి. అందరి అభిప్రాయాలను విని, చర్చించి, విభజనకు సూత్రాలను రూపొందించాలి. అవసరాన్నిబట్టి ఈ విస్తృత సంఘాన్ని అన్ని భావాల ప్రాతినిధ్య లక్షణం కలిగిన పెద్దమనుషుల/ మధ్యవర్తుల సంఘంగా కొద్దిమందికి కుదించుకోవచ్చు. క్రమంగా పరిష్కారాన్ని తేల్చిచెప్పేదశలో దానికొక చట్టబద్ధతను కల్పించి, వారి నిర్ణయాలను ప్రభుత్వం అమలుచెయ్యాలి.

ఇదంతా వీలయ్యే పనేనా అంటే – వీలుకానిదేది? అని ప్రశ్నించుకోవలసివస్తుంది. రెండువైపులా వాదాలు బిగుసుకుపోయివున్న దశ ఇది. తెలంగాణ ప్రాంతం అంతా జంటనగరాలతో సహా తెలంగాణరాష్ట్ర మవ్వాలని ఒక వాదంకాగా, సమైక్య ఆంధ్రప్రదేశ్ – ఇప్పుడున్నదున్నట్లు ఉండాల్సిందేననేది మరొక వాదం. ఉభయపక్షాలూ కొన్ని అంశాలపై సర్దుబాటు కొస్తేనే తప్ప ఈ సమస్య ముడివీడని దశకు చేరుకొంది. ఎవరివాదంపైన వారు నిలబడితే అయ్యేదేమీలేదు. రోడ్లనూ, రైళ్లనూ ఎన్నాళ్లు బందు చేయగలం? అభివృద్ధిరంగాలను, జనజీవనరంగాలను ఎన్నాళ్లు స్తంభింపజేయగలం! ఎటువైపు ఇలాంటి తీవ్రభావాలు పెట్టుకొన్నా అది వినాశనానికి దారితీస్తుందే తప్ప పరిష్కారానికి త్రోవచూపదు.

ఇప్పుడిది కేవలం రాజకీయ సమస్య. ఇందులో మొత్తం ప్రజల ఆర్థిక ప్రగతితోపాటు, తరతరాలుగా అన్నివిధాలుగా నలిగిపోయిన సామాజికవర్గాలు తమ ఉనికికోసం, వికాసంకోసం రాజ్యాధికారాన్ని కోరుకోవడం కూడా ఇమిడివుంది. ఇప్పటిదాకా రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్న వర్గాలు మరింత స్వేచ్ఛగా తమ దోపిడీని సాగించేందుకు తమకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకొని ఉద్యమాన్ని స్వార్థానికి ఉపయోగించుకొంటూ నేతృత్వం వహిస్తున్న వాస్తవస్థితి మన కంటెదురుగా కనిపిస్తున్నది. పీడిత ప్రజల తరపున ఉద్యమిస్తున్నవారి పోరాట ఫలితాలు కూడా పై దోపిడీ వర్గాలకే అందుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పుడు మళ్లీ ఈ వర్గాలే పగ్గాలు చేజిక్కించుకుంటాయి. ఈ వర్గాలే భాషాసాంస్కృతిక వైవిధ్యాలను వైరుధ్యాలుగా చూపి, తెలుగు ప్రజల మధ్య కూడా భావబంధాల్ని భంగపరచే ప్రయత్నాలు చేశాయి, చేస్తున్నాయి. దుష్టవ్యూహంతో అమలుచేసిన విగ్రహ విధ్వంసం ఇలాంటి స్వార్థపర వర్గాలపనే. ఇందులో నిందపడేదీ, బలయ్యేదీ సామాన్యప్రజలే. కోల్పోయేది మొత్తంగా మన పరువు ప్రతిష్ఠలనే.

## సంపాదకీయం

రెండు రాష్ట్రాలయినా, మూడు రాష్ట్రాలయినా సామాన్య ప్రజలు నష్టపోయేదేమీలేదు. చిన్న రాష్ట్రాల్లో అట్టడుగు సామాజికవర్గాల అభ్యున్నతికి గల అవకాశాల విషయంలో ఆశలు వున్నాయి. చిన్న రాష్ట్రాలయితే ఆర్థికాభివృద్ధి ఉండదనే వాదం వివాదాస్పదం. ఆ మాటకు వస్తే అసలు ఇప్పుడున్న రాష్ట్రాల వ్యవస్థ మొత్తం ఒక అస్తవ్యస్తవ్యవస్థ. అనేక కారణాలవల్ల ఈ వ్యవస్థ విఫలమైందని నిరూపణ అయింది. రాష్ట్రాల మధ్య నీటి తగాదాలు పరిష్కారాన్ని నోచుకోవడం లేదు. భాష, సాంస్కృతికత వంటి అంశాల్లో ప్రజలందరకు సమాన న్యాయం జరగడంలేదు. ఈవిధంగా అత్యధికంగా నష్టపోయింది – ఈ దేశంలోని తెలుగు ప్రజలు.

ఆంధ్రప్రదేశ్ అంతా ఒకే రాష్ట్రంగా ఇప్పుడున్నట్లే ఉండాలని కోరుకొనే వారిలో రాజకీయేతరులైన ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. రాష్ట్రంలోని తెలుగువారితో సమానంగా బయటి రాష్ట్రాల్లో కూడా తెలుగువారు పరుచుకొనివున్నారని చెప్పితే వారు అచ్చెరువు చెందుతారు. ఎందుకంటే – వారికి ఆ సంగతులు తెలియవు. తమిళనాడులో, కర్ణాటకలో, మహారాష్ట్రలో, ఛత్తీస్‌ఘర్‌లో, ఒరిస్సాలో తెలుగువారు పెద్ద సంఖ్యలో వున్నారంటే, వారంతా భాషాపరంగా స్వాభిమానపరంగా తమ సహజ మానవహక్కులను కోల్పోయి బ్రతుకుతున్నారని వారికి తెలియదు. ఆంధ్రరాష్ట్రాన్నీ, తర్వాత ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటుచేసుకొనే తొందరలో నాటి బలమైన రాజకీయపార్టీలు, నేతలు చుట్టూవున్న ఎన్నో తెలుగు జిల్లాలను వదులుకున్నారని నేటితరం చాలామందికి తెలియదు. నిజానికి ఏడేళ్లక్రితమే మరోసారి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘాన్ని నియమించి, మొత్తంగా సమస్యను తిరగదోడి, సమగ్ర పరిష్కారానికి ప్రయత్నించివుంటే బాగుండేది. తమ స్వార్థంకోసం ఎన్నో విధాలుగా ఉద్యమాన్ని రెచ్చగొట్టిన పాపం కాంగ్రెసు పార్టీది. ఇప్పుడు ఇంతగా ఉద్రేకాలు పెరిగి, ఉద్యమం అన్నివర్గాలలోకి, ప్రజల్లోకి చేరుకొన్న తర్వాత ఇప్పుడు స్థిమితంగా వాయిదా జపంచేయడానికి వీలులేదు. విభజనకు స్థూలంగా అంగీకరిస్తూ ప్రకటించడం తక్షణావసరం.

ఇదే సమయంలో అన్ని ప్రాంతాల్లో ఉన్న రచయితలు, కవులు, భాషోద్యమకారులు, జాతి సాంస్కృతిక నేతలు తెలుగు సమాజంలో పేరు ప్రఖ్యాతులు కలిగియున్న వారు తమంతట తాముగా ఒక నైతిక బాధ్యతను నెత్తికెత్తుకోవలసిన అవసరం ఉంది. అన్ని ప్రాంతాల ప్రజల మధ్య భాషా సాంస్కృతిక బంధాలను కాపాడుతూనే రాజకీయ విభజన సరళంగా జరిగేందుకు దోహదపడవలసిన అగత్యం ఉంది. ఇందుకు చొరవ తీసుకొని ముందుకురాగల సాంస్కృతిక నేతల కోసం జాతిజనులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఆ ప్రాంతంలో రాజకీయ శక్తుల పునర్వర్గీకరణకు, క్రొత్త వరవడికి దారితీస్తుందని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే, అందుకు ముందుగా అలాంటి ప్రగతిశీల రాజకీయ శక్తులు మరింతగా తమలో ఐక్యతను సాధించడంతోపాటు, అధికారంపైనే కన్నువేసి ఎన్నికల రాజకీయాల్లో లబ్ధికై రాజకీయ అవినీతికి పాల్పడే నాయకులను నియంత్రించడం చాలా ముఖ్యం. ఇందులో విఫలమైతే మళ్లీ అవే స్వార్థశక్తులు అధికారాన్ని పూర్తిగా చేజిక్కించుకొంటాయి.

మొత్తంమీద తెలుగుజాతి ఇప్పుడు రాజకీయ అనిశ్చితిని ఎదుర్కొంటున్నది. ఇందులో నుంచి అతి తక్కువ నష్టంతోనయినా బయటపడి, ఎన్ని రాష్ట్రాల్లోవున్నా తెలుగువారంతా మన తోబుట్టువులేనని, అందరి కష్టాలు, మానమర్యాదలు, పరువు ప్రతిష్టలు జాతి సమిష్టిగా మూటగట్టుకోవలసినవేనని – మన సాంఘిక చరిత్రకేకాదు, రాజకీయ చరిత్రకు కూడా మనమే ఎప్పటికీ వారసులమని గుర్తుపెట్టుకోవాలి. ఆంధ్రులు వేరు, తెలుగువారు వేరుకాదు. వారు వీరే, వీరు వారే. చరిత్రలో ఎటునుంచి ఎటువెళ్లి వెతికినా సమిష్టివారసత్వమే. ఏ భాగాన్ని అందులో తొలగించినా అది అసమగ్రమవుతుంది.

తెలుగువారు నివసించే నేల అంతా తెలంగాణమే. తెలుగునాడే. అది కొంత కోస్తాలో, కొంత తెలంగాణంలో, కొంత రాయలసీమలో వుంటే, మరికొంత చుట్టూవున్న రాష్ట్రాలలో ఉంది. ఇదంతా తెలుగునేలే. ఈ తెలుగునేలపై వున్న తెలుగువారంతా మనవారే. వైవిధ్యభరితమైన ఈ జాతి అనేక కాంతులను వెదజల్లుతుంది. తన మేధోసంపత్తితో, శ్రమశక్తితో విశ్వాన్నే ప్రభావితం చేసేందుకు ముందుకు సాగుతూనే ఉంటుంది.

**7-10-2011**



**ఏ రాష్ట్రంలో ఉన్నా ఏ దేశంలో ఉన్నా తెలుగువారంతా ఒక్కటే**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=436**